తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
09 డిసెంబర్ 2024
పేజీలు : 08

## ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను
# టీ - ఫైబర్ ద్వారా అందిస్తాం

- రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం
- పైలెట్ ప్రాజెక్టు కింద 3 గ్రామాలలో సేవలు ప్రారంభం
- టీ- ఫైబర్ యాప్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి) :
రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ - ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీలి తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమీక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ప్రజలకు అందించే టి- ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ , కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు.మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కేలను ఏర్పాటు చేయనుందని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, ఇతర ప్రాంతాలు ఇంటరాక్టివ్ క్యూఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు.మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హెూటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

మిగతా 2లో..





## నిరుపయోగంగా మారిన కమాన్ పూర్ బస్సు షెల్టర్..!

### దాని స్థానంలో నూతన బస్టాండ్ నిర్మించాలని కోరుతున్న ప్రయాణికులు

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్మారక బస్టాండ్ నిరుపయోగంగా మారింది. 1997 ఏప్రిల్ 4న ఈ బస్టాండ్ ను అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీ ఎన్ వి సురేంద్రబాబు చేతుల మీదుగా ఈ బస్టాండ్‌ను ప్రారంభించారు. అప్పుడు కమాన్ పూర్ ఎస్సైగా ఉన్న ఎం. వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ బస్టాండ్ ను నిర్మించడం జరిగింది. కాగా ఈ బస్టాండ్ ప్రారంభోత్సవంలో గోదావరిఖని ఏఎస్పి సందీప్ శాండిల్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అప్పటి ప్రజల సహకారంతో వెంకటరమణ శ్రమపడి ఈ పోలీసు స్మారక బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగింది. ప్రస్తుతం అందులో ద్విచక్ర వాహనాలకు, చెత్త చెదారం వేసేందుకు మాత్రమే పనికి వచ్చి నిరుపయోగంగా మారింది. దూర ప్రాంతాలకు వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఆ బస్టాండ్ లోపల తమ వాహనాలను పెట్టి యధావిధిగా గ్రామాలకు వెళ్లి వచ్చిన తర్వాత తీస్తున్నారు. ఈ గ్రామంలో నుండి వందలాదిమంది ప్రయాణికులు రోడ్డుపైనే నిల్చుండే పరిస్థితి నెలకొంది. మంత్రి శ్రీధర్ బాబు దృష్టి సారించి ఈ బస్సు షెల్టర్ ను తొలగించి నూతన బస్టాండ్ నిర్మించాలని కమాన్ పూర్ మండల, గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



## వివిధ జిల్లాల పట్టభద్రుల ఓటు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మద్దతు కోరిన శేఖర్ రావు

- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 08 (జనంసాక్షి) :
కరీంనగర్ లోని స్థానిక సెయింట్ ఫాల్ స్కూల్ పట్టభద్రుల ఓటు అవగాహనా కార్యక్రమంలో పాల్గొని100 మందితో సమావేశం అయి వారి మద్దతుకోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పాల్గొని పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని, ట్రస్మా సంఘాన్ని స్థాపించిన అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రైనింగ్ ఇచ్చేలా కృషి చేసానని, పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రైవేట్ పాఠశాలల

మిగతా 3లో..



## ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను టీ - ఫైబర్ ద్వారా అందిస్తాం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



తంగళ్ళపల్లి డిసెంబర్ 08.(జనం సాక్షి). అప్పుల బాధ తాళలేక తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షమీం 46 (సంవత్సరాల) అనే వ్యక్తి మానేరు వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ పోషణ నిమిత్తం టైలరింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల తన పెద్ద కుమార్తె వివాహం చేయగా అప్పుల పాలయ్యాడు. అప్పులు పెరిగిపోవడంతో వాటిని తీర్చే మార్గం కనబడకపోవడంతో మనస్థాపానికి గురై ఆదివారం రోజున సిరిసిల్ల మానేరు వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని భార్య కౌసర్ తెలిపారు. ఈ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి, శవ పంచనామ నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా మాజీ ఎంపీటీసీ కొయ్యడ శ్రీదేవి జన్మదిన వేడుకలు

హుజురాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి ) :
మాజీ ఎంపీటీసీ కొయ్యడ శ్రీదేవి- కమలాకర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కౌన్సిలర్లు శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక – శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, కల్లపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, మారెపల్లి సుశీల, ప్రతాప మంజుల, కొండ్ర జీవిత, మొలుగు సృజన, నాయకులు గందే శ్రీనివాస్, పోరెడ్డి శంకర్ రెడ్డి, ములుగు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా జూలపల్లిలో మల్లికార్జున స్వామి శోభయాత్ర..!

### పల్లకి మోసిన దుద్దిల్ల శ్రీను బాబు

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి లో ఆదివారం పర్వతాల మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది షష్టి వారాల్లో భాగంగా మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర ఎలాబోయిన వంశీయులైన నిర్వాహకులు పల్లకిలో స్వమి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ప్రతిష్టించి స్వామి వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లడం అన్నావాయితీగా వస్తున్న సంప్రదాయం. డోలు వాయిద్యాలా మధ్య ఒగ్గు కళాకారుల విన్యాసాలు, మహిళల కోలాట నృత్యాల నడుమ కన్నుల పండువగా శోభ యాత్ర కొనసాగింది. నిర్వాహకులు ఎలాబోయిన అమ్మక్క తిరుపతి ఇంటి నుండి మల్లిఖార్జున స్వామి ఆలయం వరకు కొనసాగింది. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ తదితర ముఖ్య నాయకులు మల్లికార్జున స్వామి శోభాయాత్రలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి పల్లకి మోసారు. శ్రీను బాబు శోభయాత్రలో పాల్గొన్న ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీను బాబు ఆకాంక్షించారు. మల్లికార్జున స్వామి ఆలయ నిర్వాహకులు మల్లికార్జున స్వామి వారి చిత్రపటాన్ని దుద్దిల్ల శ్రీను బాబు కి అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఒగ్గు పూజారులు ఆలయంలో పునః ప్రతిష్టించారు. ఈ శోభ యాత్రలో జూలపల్లి గ్రామస్తులతో పాటు మండలంలోని పలు గ్రామాల భక్తులు, పలు పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

గంభీరావుపేట మండలం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో

## ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలి..

### ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్..

గంభీరావుపేట డిసెంబర్ 8 (జనంసాక్షి): గంభీరావుపేట మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనుకూలంగా ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలి. ఉపాధ్యాయులు లేనిది విద్యార్థులకు ఏ రకంగా బోధన అందుతుంది ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్య తీరడం లేదు ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడంలో ప్రభుత్వం ఎందుకు బాధ్యత వహిస్తలేదు. అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉంటేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది వెంటనే మండలంలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని తల్లిదండ్రు లను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.

## రెడ్డి సంఘం అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి



శంకరపట్నం డిసెంబర్ 8 జనం సాక్షి:
కరీంనగర్ జిల్లా మానకొండూర నియోజకవర్గం శంకరపట్నం మండలం మెట్‌పల్లిలో ఆదివారం గ్రామ రెడ్డి కులస్థులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం ఏర్పాటుచేసి సంఘ అధ్యక్షుడిగా మాడా రవీందర్ రెడ్డిని, ఉపాధ్యక్షుడిగా మాందాడి శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా లింగాల సంజీవరెడ్డి, కానుగంటి చంద్రారెడ్డి, మాడ శ్రీకాంత్ రెడ్డి, వంగల సురేశ్ రెడ్డి, నాగేల్లి తిరుపతిరెడ్డి, మందాడి రాజిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



తంగళ్ళపల్లి డిసెంబర్ 08.(జనం సాక్షి).
తంగళ్ళపల్లి మండలం, బస్వాపూర్ గ్రామంలో అట్టహాసంగా సీఎం కప్ ఆటల పోటీలను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా వాలీబాల్ పోటీలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ గంగాధర వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దువ్వాసి దేవరాజు, ఆకుల పరుశురాం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## బి ఆర్ ఎస్ గద్దెను కూల్చినందుకు నిరసన..

గంభీరావుపేట డిసెంబర్ 8 (జనం సాక్షి):
గంభీరావుపేట మండలంలోని రాజరాజేశ్వరి కాలనీలో, సిరిసిల్ల కామారెడ్డి, రహదారిలోబి ఆర్ ఎస్ గద్దెను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చడంపై, ఆదివారం బి ఆర్ ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ గుర్తుగా కారును ఉంచాము, దానిని కూల్చడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. శనివారం గుర్తుతెలియని వ్యక్తులు, గద్దెను కూల్చివేయడం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుల హస్తం ఉందని దుయ్యబడ్డారు. ఇలాంటివి మానుకోవాలని, హెచ్చరించారు తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్లో, ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ బాపు రాజారాం శ్రీనివాస్ పిట్ల శేఖర్, ఉన్నారు.

## త్రిపద చూర్ణం పుస్తకం ఆవిష్కరణ



హుజురాబాద్, డిసెంబర్ 8 ( జనం సాక్షి) : హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జంతు శాస్త్రము అధ్యాపకులు పున్నం చందర్ నాగమల్ల రచించిన త్రిపద చూర్ణం పుస్తకం ఆదివారం రోజున కరీంనగర్ లో ఐఎంఎ భవన్ లో ఆవిష్కరించారు. భవాని సాహిత్య వేదిక వైరాగ్యం ప్రభాకర్, కవి, రచయిత మౌన, మల్లిక్, హాస్య బ్రహ్మ శంకర్ నారాయణ ఆధ్వర్యంలో త్రిపద చూర్ణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పుస్తక రచయిత పున్నం ఛందర్ ను ఘనంగా సత్కరించారు. పున్న%శీ% చందర్ గతంలో 108 ఆటవెలది పద్యాల తో పున్నం శతకం పుస్తకం ను కరోనా కాలంలో విడుదల చేయడం జరిగింది. ఇప్పటి వరకు దాదాపుగా 150 కి పైగా వచన కవితలు,వివిధ అంశాల గురించి రచనలు, కవితలు రాశారు. పున్న%శీ% చందర్ మాట్లాడుతూ... తెలుగు సాహిత్యం పట్ల రాసినందుకు పురస్కారముల, అవార్డులు రాష్ట్రీయ, జాతీయ స్థాయి లో అందుకున్నానని తెలిపారు. తెలుగు భాషా, సంస్కృతిని కాపాడుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, అధ్యాపకులు పున్నం చందర్ ను అభినందించారు.




## ఎరుకల సంఘం జిల్లా కార్యవర్గం

పెద్దపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా ఎరుకల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుక చేసినట్లు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెంసారపు తిరుపతి తెలిపారు. ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన సమావేశం లో ఎన్నిక చేశారు. జిల్లా అధ్యక్షునిగా మానుపాటి రవి, ప్రధాన కార్యదర్శి అల్లెపు సదన్న, ఉపాధ్యక్షులుగా లోకిని రాజయ్య, మానుపాటి ఆంజనేయులు, రెవెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా మానుపాటి అనిల్, లోకినీ సది, కోశాధికారి అల్లెపు లక్ష్మీ కాంతారావు ఎన్నిక య్యారు. ఎన్నికైన వారికి సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## అవినాష్ కు ముఖ్యమంత్రి ఆశీర్వాదం

### సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



పెద్దపల్లి,డిసెంబర్ 08 (జనంసాక్షి) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ ను ఆశీర్వదించారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడుగా బొంకూరి అవినాష్ భారీ మెజారిటీతో గెలుపొందగా, ఆదివారం హైదారాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినాష్ ను ప్రత్యేకంగా అభినందించి వెన్ను తట్టారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవినాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## 1 కోటి 31 లక్ష 97 వేల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

- అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదు
- చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని 26,27,28 వార్డుల్లో ప్యాకేజీ-9 ద్వారా (టి యు ఎఫ్ ఐ డి సి) నిధులు 1 కోటి 31 లక్షల 97 వేల రూపాయలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టే సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ, కల్వర్ట్ ల నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ముందుగా పలు వార్డుల ప్రజలు, నాయకులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీహిత సూపర్ మార్కెట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్,డిసెంబర్ 08(జనంసాక్షి) :
సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీహిత సూపర్ మార్కెట్ను ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, తో పాటు గజబింకార్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వామికు అన్నదానం



సుల్తానాబాద్, డిసెంబర్ 08(జనంసాక్షి) : పట్టణానికి చెందిన కాసర్ల మధుసూదన్ రెడ్డి కుమారుడైన కాసర్ల వంశీకృష్ణ జన్మదిన సందర్భంగా ఆదివారం శాస్త్రినగర్ లోని హనుమాన్ టెంపుల్ దగ్గర అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాసర్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కుమారుడు కాసర్ల వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి సాయిరి మహేందర్,మిట్టపల్లి మురళి,వేగోళం శంకర్,లక్ష్మణ్ తోపాటు పలువురు స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్‌కు గుర్తింపు

### అధ్యక్ష కార్యదర్శులుగా రవీందర్, శ్రీనివాస్ గౌడ్



సుల్తానాబాద్, డిసెంబర్ 08 (జనంసాక్షి) వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఏరియాకు అనుబంధంగా సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ను గుర్తిస్తూ సర్టిఫికెట్ అందజేశారు.ఏరియా కోఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు అధ్యక్షతన ఆదివారం కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేస్తూ గుర్తించారు. సుల్తానాబాద్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బైరగోని రవీందర్ ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్ గౌడ్,చొప్పరి సుమన్లతో పాటు పలువురు సభ్యులతో కూడిన నూతన అసోసియేషన్ ఏర్పడింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సుల్తానాబాద్ అసోసియేషన్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వడంతో ఈరోజు నుంచి ఈ సంఘం పూర్తి బాధ్యతలో పలు సామాజిక సేవలతో పాటు, నడవండి, నడిపించండి, అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో అందరి సహకారంతో ముందుకు పోతామని అధ్యక్షుడు బైరగోని రవీందర్ కార్యదర్శి మంద శ్రీనివాసులు అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్, భారతి, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, గుడిపాటి రమణారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, పెంచాలా కిషన్, దాసరి అశోక్, గంగా తిరుపతి, వెంకటరెడ్డి, పెగడ పరశురామ్, ఎల్లె రాజు తదితరులు ఉన్నారు.



## విద్యుత్ శాఖ వాచ్ మెన్ అసోసియేషన్ ఎన్నిక

సుల్తానాబాద్,డిసెంబర్ 08(జనంసాక్షి) :
పెద్దపల్లి డివిజన్ ఎన్పీడీసీఎల్ వాచ్ మెన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సుల్తానాబాద్ లో ఎన్నుకున్నారు. మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన పూసల రాజ్ కుమార్ అధ్యక్షునిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షునిగా ఈర్ల సదయ్య గౌరవ అధ్యక్షుడిగా దూడపాక పోయెలు కోశాధికారిగా వేణుగోపాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన రాజకుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఉన్నతమైన బాధ్యతను అప్పజెప్పిన తోటి సహచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం ఎదుర్కొం టున్న సమస్యలను అందరి సహకారంతో సమిష్టిగా కృషి చేసేందుకు ముందుకు పోతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం వేణు, గొడుగుల కొమురయ్య సది, క్రాంతి, ప్రభాకర్, ఓదెలు, సదయ్య, మైలారం తిరుపతి, వద్దే రాజయ్య, కనపర్తి శ్రీనివాస్, సాయి, శంకరయ్య, పరశురాములు, మణికంఠ, స్రవంతి,తదితరులు ఉన్నారు.

## ఘనంగా పడిపూజ మహోత్సవం



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 08 (జనంసాక్షి):
పట్టణములో 18 వ డివిజన్ అల్లూరులో కొయ్యాడ సంతోష్- రమ్య, సంతోష్ గౌడ్, కొయ్యాడ శంకర్ - సత్యవతి దంపతులు శనివారం రాత్రి ఘనంగా మహా పడిపూజ మహోత్సవం జరిగింది. అయ్యప్పకు అభిషేకంతో పాటు అమ్మవారికి కుంకుమ పూజ ప్రత్యేకంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్-శైలజ పాల్గొని ఈ సీజన్లో అయ్యప్పలు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారని ఈ పూజలతో వారి కుటుంభంతోపాటు ఈ సమాజం ఆయురారోగ్యాలతోపాటు వ్యవసాయం అభివృద్ధి చెందాలని అయ్యప్ప వేడుకోవడం జరిగింది. వీరితోపాటు ఈ కార్యక్రమంలో మాంత్రిక పూజారి సాయి కిరణ్ శర్మ,గురుస్వామి అద్దంకి సారంగచారి, అర్చకులు దేవ్ ప్రకాష్ పాండే, పవన్ ఆధ్వర్యంలో జరుగగా కార్పొరేటర్ శంకర్ నాయక్, సాగంటి శంకర్, మాజీ కార్పొరేటర్ స్టాలిన్ గౌడ్, నాయకులు మెడి సదయ్య గోపాల్ రావు, కందె సాగర్, బద్రి దేవేందర్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సరియైన వైద్యం అందించాలి

### -ఏరియా జీఎం బండి వెంకటయ్య



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 08 (జనంసాక్షి): సింగరేణి ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు నాణ్య మైన వైద్యం అందించాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య వైద్య సిబ్బందికి సూచించారు. ఆదివారం సెక్టార్-3 ఆసుపత్రిని సందర్శించి రోజు వస్తున్న రోగుల వివరాలు, మందులు, ఆసుపత్రిలోని సదుపాయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఏలాంటి ఆలసత్వం ప్రదర్శించకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించి, అవసరమైన వారికి ల్యాబ్లో పరీక్షలు చేయించి మందులను పంపిణీ చేయాలన్నారు. ఏరియా జీఎంగా పదవి భాద్యతలు స్వీకరించిన తరువాత మొదటి సరిగా రావడంతో మెడికల్ సూపరింటెండెంట్ డా॥ మహిపాల్, వైద్య సిబ్బందితో కలిసి జీఎంకి పూలమొక్క అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఎస్ఓటుజీఎం ఏం,రాముడు, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, డీజీఎం సివిల్ ధనుంజయ, డా. చంద్ర శేఖర్, మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.